# పేద రోగుల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాలు.

## పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ సభ్యుడు పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి.







**కోసమే ఉచిత వైద్య శిబిరాలు..**
**పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ సభ్యులు.**

**పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం.**

**విజయవంతంగా 64వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 25:**
పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి అన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో సంజామల మండలం మంగంపల్లెలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 63వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తన తల్లిదండ్రుల నుండి తనకు వచ్చిన 10 ఎకరాల పొలాన్ని పేదల కోసమే కేటాయించినట్లు చెప్పారు. తన పదకరాల పొలంలో పెద్దిరెడ్డి ట్రస్ట్ తరఫున ప్రజా వైద్యశాలను నిర్మించి అక్కడ పేదలకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. పేద ప్రజలకు డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డినీ సేవలు అభినందనీయమనీ అన్నారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తనకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు. 63వ మెగా వైద్య శిబిరంలో 1500 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్, షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి , ముక్కు , గొంతుకు సంబందించిన జబ్బులకు , దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.











## టిడిపి జిల్లా అధ్యక్షురాలు గౌరుచరితరెడ్డి జిల్లాప్రధాన కార్యదర్శి ఫిరోజ్ లను

# ఘనంగా సన్మానించిన తాటికొండ బుగ్గ రాముడు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:**
నంద్యాల జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన గౌరు చరితారెడ్డి ని,జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్ఎండి.ఫిరోజ్ ని టీడీపీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు ఘనంగా సన్మానించారు.నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం నాడు నంద్యాల పట్టణ శివారులోని చాపిరేవుల గ్రామంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్?లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బి.సి. జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జయసూర్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా ప్రస్తుతం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ ఎండి. ఫిరోజ్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ప్రమాణ స్వీకారం అనంతరం జిల్లా అధ్యక్షురాలుని అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి ని ఘనంగా సత్కరించిన నంద్యాల వైఎస్ఆర్ నగర్38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు శాలువా కప్పి బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మరియు నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎంఎంటి ఫిరోజ్ ల నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ నగర్,నందమూరి నగర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.





## టిడిపిజిల్లా కార్యదర్శి బొల్లి సౌభాగ్యవతి ని ఘనంగా సన్మానించిన తాటికొండ బుగ్గరాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 25:**
నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ కు చెందిన బొల్లి సౌభాగ్యవతి కి టిడిపి జిల్లా కార్యదర్శిగా పదవి స్వీకరించినందున ఆదివారం నాడు చాపిరేవుల సమీపంలోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా అధ్యక్షులుగా గౌరు చరితారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ఎండి.ఫిరోజ్ అలాగే జిల్లా జాయింట్ సెక్రటరీ గా బొల్లి సౌభాగ్యవతి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు సౌభాగ్యవతి ని ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డే నాగేంద్ర, హిమామ్ హుస్సేన్, మధురెడ్డి,లింగమయ్య, శంకర్ గౌడ్, ప్రవీణ్, వెంకటేశ్వర రెడ్డి, నాగ శేషులు, చిన్న రాయుడు తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

